తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

శుక్రవారం 12 డిసెంబర్ 2025 | పేజీలు : 8

Follow :






# ప్రశాంతంగా

- ముగిసిన మొదటి విడత పంచాయతీ ఎన్నికలు
- జిల్లాలో 89.69శాతం పోలింగ్ నమోదు
- పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు






**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
సూర్యాపేట జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి.మొదటి విడతలో భాగంగా జిల్లాలోని ఎనిమిది మండలాలలో జరిగిన ఎన్నికల్లో 89.69 శాతం పోలింగ్ నమోదయింది. జిల్లాలో మొదటి విడతలో 159 గ్రామపంచాయతీలు, 1442 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. ఇందులో 7 సర్పంచులు, 198 వార్డులు ఏకగ్రీవం కాగా మిగిలిన 152 సర్పంచులు, 1244 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ నిర్వహించారు.జిల్లాలో ఉదయం 9 గంటల వరకు 27.21శాతం, 11 గంటల వరకు 61.75 శాతం, ఒంటి గంట వరకు 87.77 శాతం నమోదు అయింది.పోలింగ్ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి వరకు నిర్వహించారు. ఒంటి గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న వారికి ఓటు హక్కును వినియోగించుకునే సదుపాయం కల్పించారు.ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటింగ్ లో పాల్గొన్నారు. జిల్లాలో మొత్తంగా 89.69 శాతం పోలింగ్ నమోదు అయింది. సూర్యాపేట జిల్లాలో మొదటి విడతలో భాగంగా ఎన్నికలు జరిగిన ఆత్మకూర్ (ఎస్) మండలంలో 89.81శాతం, సూర్యాపేట మండలంలో 90.30శాతం, జాజిరెడ్డిగూడెం మండలంలో 90.72శాతం, మద్దిరాల మండలంలో 89.75శాతం, నాగారం మండలంలో 89.17శాతం, నూతనకల్ మండలంలో 90.87శాతం, తిరుమలగిరి మండలంలో 91.05శాతం, తుంగతుర్తి మండలంలో 86.91శాతం పోలింగ్ నమోదైంది. మొదటి విడత ఎన్నికలు జరిగిన ఎనిమిది మండలాలలో మొత్తం 229227 మంది ఓటర్లలో 205583 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కును వినియోగించుకున్న వారిలో పురుషులు 102631, మహిళలు 102948, ఇతరులు నలుగురు ఉన్నారు.పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేలా పోలీసులు పట్టిష్టమైన చర్యలు చేపట్టారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటేయడానికి పట్టణాలు,నగరాల నుంచి ప్రజలు పల్లె బాట పట్టారు.పెద్ద ఎత్తున సొంతూళ్లకు తరలివచ్చారు.ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేట్ వాహనాల్లోనూ రద్దీ కనిపించింది. మొత్తం మూడు దశల్లో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో మొదటి విడత పూర్తి కాగా, మిగిలిన రెండు విడతలు ఈ నెల 14, 17వ తేదీలలో ఎన్నికలు జరగనున్నాయి.







# ముగిసిన మొదటి విడత ఎన్నికల ప్రక్రియ



**నూతనకల్ డిసెంబర్ 11 ( జనంసాక్షి)**
మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో జరిగిన ఎన్నికల ప్రక్రియ గురువారంతో ముగిసింది.కాగా మండలంలో మొత్తం 17 గ్రామపంచాయతీలకు గాను కాంగ్రెస్ 6,రెబల్ కాంగ్రెస్ (మిత్రపక్షాలు) 1, బిఆర్ఎస్ 9, సిపిఐ(ఎం)1 స్థానాలను కైవసం చేసుకున్నారు.

**మండలములో గెలుపొందిన సర్పంచ్ ల వివరాలు..**

నూతనకల్- మహేశ్వరం మల్లికార్జున్ బిఆర్ఎస్ పార్టీ విజయం.

ఎర్ర పహాడ్ -గాదుదుల లింగరాజు యాదవ్ బిఆర్ఎస్ విజయం.

దిర్షనపల్లి -పాండవుల లింగన్న కాంగ్రెస్ పార్టీ విజయం

పెదనెమిల-సురకంటి లావణ్య మధు బిఆర్ఎస్ విజయం

బికుమల్ల -రామ సహాయం మమత అనుపమ్ రెడ్డి కాంగ్రెస్ విజయం.

మాచినపల్లి -గుగులోతు కోటేష్ బి ఆర్ ఎస్ విజయం

లింగంపల్లి -మాదాసు చిన్న వెంకన్న బీఆర్ఎస్ పార్టీ విజయం.

మిర్యాల -అనంతుల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ విజయం.

చిల్పకుంట్ల -అంజపల్లి నర్సమ్మ లక్ష్మయ్య సిపిఐ(ఎం) విజయం.

వెంకేపల్లి -ఇమ్మడి జయకుమార్ కాంగ్రెస్ విజయం.(మిత్రపక్షాలు బలపరిచిన)

యడవల్లి -జటంగి కృష్ణ బి ఆర్ ఎస్ విజయం..

తాళ్ల సింగారం -జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ కాంగ్రెస్ విజయం

టీక్యా తండ - స్వతంత్ర అభ్యర్థి లావుడ్య జ్యోతి సుధాకర్ విజయం.

బక్క హేమ్లా తండా -గుగులోతు కృష్ణా నాయక్ కాంగ్రెస్ విజయం

సోమ్లా తండ - గుగులోతు దీప శంకర్ కాంగ్రెస్ విజయం

అలుగునూరు-బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాస నరేందర్ విజయం.

కొత్త తండా-బానోతు శ్రీను కాంగ్రెస్ విజయం.

## బి.జె.పి పార్టీ బలపరచిన ముదిగొండ
# రామాంజనేయులు ఘన విజయం



**చండూరు డిసెంబర్ 11 (జనంసాక్షి)**
చండూరు మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. చామలపల్లి గ్రామ సర్పంచ్ గా బి.జె.పి పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి ముదిగొండ రామాంజనేయులు ఘన విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థి కాటం రవి మీద 253 ఓట్ల ఆధిక్యంతో ఘన విజయం సాధించారు. దీంతో సర్పంచ్ అనుచరులు, గ్రామస్తులు టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ముదిగొండ రామాంజనేయులు మాట్లాడుతూ... నాపై నమ్మకంతో నాకు ఓట్లు వేసి ఘనవిజయం అందించిన గ్రామ ప్రజలకు పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

## గ్రామాభివృద్ధికి అంకితభావమే నా ధ్యేయం

**ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి**

**బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కర్నాటి వరలక్ష్మి పాండు**



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 11 (జనంసాక్షి):** భీమనపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టడం తన జీవిత లక్ష్యమని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కర్నాటి వరలక్ష్మి పాండు తెలిపారు. గ్రామ ప్రజలు తనపై నమ్మకంతో ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే, గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని స్పష్టం చేశారు. గ్రామ సమస్యలను సమగ్రంగా పరిశీలించి, వాటికి శాశ్వత పరిష్కారం కొరకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతానని వరలక్ష్మి అన్నారు. మౌలిక వసతుల విస్తరణ, సిసి రోడ్లు, తాగునీటి సదుపాయం, విద్యా, వైద్య రంగాల పురోగతి వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వం ఇవ్వడం, పారదర్శక పరిపాలనతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. భీమనపల్లి అభివృద్ధి కోసం తమకు ఆశీర్వాదంగా ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని గ్రామ ప్రజలను కోరారు.

# ఓటరు మహాశయులు ఆలోచించండి!

**○ నోటుకు ఓటు- ఊరికి అభివృద్ధి శూన్యం ○ ఐదొందలు, వెయ్యి తో ఐదేళ్లు ఊరినే తాకట్టు ?**

**○ మందు, పైసలు లేకుండా ప్రచారమే లేదు ? ○ ఈ నాలుగు రోజులు తాగినోడికి తాగినంత, తిన్నోడికి తిన్నంత!**

**టేకులపల్లి, డిసెంబర్ 11(జనంసాక్షి):** ఓట్ల పండగ వచ్చిందంటే వివిధ పార్టీల నాయకులకు, బరిలో ఉండే అభ్యర్థులకు ఓటర్లంటే ఎక్కడ లేని ప్రేమ పుట్టుకొస్తుంది. ఇంతకాలం పట్టించుకోని, గ్రామంలోని ఆ పని చేయాలి ఈ పని చేయాలని అడిగితే చూద్దాం చేద్దాం అంటూ తప్పించుకుంటూ, గట్టిగా అడిగితే ఓట్లు ఉట్టిగా వేశారా? బెదిరింపులకు కూడా పాల్పడుతుంటారు. తీరా ఎన్నికలు బరిలో నిల్చున్నప్పుడు వంగి వంగి దండాలు, ప్రచారం జరిగే పది రోజులు తాగినోడికి తాగినంత, తిన్నోడికి తిన్నంత, అది చేస్తాం ఇది చేస్తాం, ఈ ఒక్కసారి గెలిపించండి అంటూ ఇంటింటికి తిరుగుతూ ప్రాధేయ పడుతున్నట్టు నటిస్తూ ఓట్లు వేయించుకోవడానికి ఎన్నో కుస్తీలు పడుతుంటారు. పొద్దు పొద్దున్నే డోర్ కొట్టి హోటల్స్ తో చేతులు గడ్డాలు పట్టుకుంటూ మా గుర్తుకు ఓటెయ్యండి. అంతులేని అభివృద్ధి చేస్తామంటూ, సమస్యలన్నీ తీరుస్తామంటూ ప్రజా సమస్యలపై ఎక్కడ లేని ప్రేమ కురిపిస్తుంటారు. ఎన్నికల కంటే ముందు ఊరు గాలికి సమస్యలన్నీ వదిలేశారు. డబ్బు సంపాదనే ధ్యేయంగా పాలకుల వ్యవహరించే తీరును ఎండగట్టాల్సిన ఓటర్లు, ఊరి గురించి, స్థానిక సమస్యలు గురించి తెలిసి ఎవరైతే సమస్యలు పరిష్కరిస్తారో వారిని ఎన్నుకోవాల్సింది పోయి ప్రచారం జరిగే ఆ పది రోజులు క్వార్టర్ సీసాకు, నోటుకు ఓటు వేయడానికి అలవాటు పడి గ్రామాభివృద్ధికి తోడ్పడే అభ్యర్థులను ఎన్నుకునే పరిస్థితులు కనిపించినంతకాలం గ్రామాభివృద్ధి శూన్యమే. ఓటుకు నోటు, క్వాటర్ బాటిల్, ఐదొందలు, వెయ్యి రూపాయలకో అమ్ముడుపోతే ఐదేళ్లు ఊరినే తాకట్టు పెట్టినట్టు. ఓటర్ మహాశయులు నోటుకు ఓటును అమ్ముకుని అభ్యర్థులను బంగారు బాటలో నడిపిస్తారో, గ్రామాలను తాకట్టుపెట్టి మరో ఐదేళ్లు బురదలో కూరుకు పోతారో ఆలోచించుకోవాల్సిన సమయం వచ్చింది. క్వార్టర్ మందుకి, డబ్బు,తాయిలాలు లాంటి ప్రలోభాలకు లొంగకండి, గ్రామాభివృద్ధికి సహకరించే మంచి అభ్యర్థులను గెలిపించుకొని గ్రామ స్వరాజ్యానికి పాటుపడండి.

## ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

**ఎస్ లింగోటం బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఢిల్లీ మాధవరెడ్డి**

**చౌటుప్పల్ డిసెంబర్ 11 (జనం సాక్షి)** ప్రజలు ఆదరించి సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని ఎస్ లింగోటం బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఢిల్లీ మాధవరెడ్డి అన్నారు.గురువారం మండలంలోని ఎస్ లింగోటం గ్రామంలో సిపిఎం,బిజెపి మద్దతులతో బిఆర్ఎస్ బలపరిచిన ఢిల్లీ మాధవరెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయాలన్న సంకల్పంతో సర్పంచ్ బరిలో నిలిచానని, అన్ని వర్గాల ప్రజలు ఆదరించి ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని ఆ పార్టీ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో మహిళలకు 2500 రూపాయలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. వృద్ధాప్య పెన్షన్లు 4000 రూపాయలు ఇస్తామని చెప్పి ఎక్కడ ఇచ్చింది లేదన్నారు. నిరుద్యోగ భృతి ఊసే లేదన్నారు. ఇక గ్రామపంచాయతీలకు అభివృద్ధి ఎక్కడ ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు ప్రజలు మోసపోవద్దని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉన్న పరిస్థితులు నేడు అసలు కనిపించడం లేదని గ్రామాలలో ఉండే ప్రజలే ఆవేదన వ్యక్తం



చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా గ్రామంలో ప్రజలు ఆలోచించి గ్రామాలను అభివృద్ధి చేసే వారిని ఎన్నుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ తోనే సాధ్యమని అన్నారు.సర్పంచ్ గా ఒక్కసారి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంతో పాటు గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అందరి సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఉంగరం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వారితో సిపిఎం,బిజెపి,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి పాటుపడుతా ఆశీర్వదించండి

**పీపల్ పహాడ్ కాంగ్రెస్ అభ్యర్థి పులనగారి నాగేశ్వరి అశ్విన్ కుమార్ గౌడ్**

**చౌటుప్పల్ డిసెంబర్ 11 (జనంసాక్షి)** తమ గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడతానని గ్రామ ప్రజలు కత్తెర గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి తనను అందరూ ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ కాంగ్రెస్ అభ్యర్థి పులనగారి నాగేశ్వరి అశ్విన్ కుమార్ గౌడ్ ప్రజలను కోరారు. గురువారం చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించిన ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ..గ్రామంలో దళిత, బిసి,వెనుకబడిన తరగతుల చెందిన ఎన్నో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని,వారి పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మంజూరు చేయించి ఆదుకోవడం జరుగుతుందన్నారు.చాలా మందికి పక్క గృహాలు లేకపోవడంతో ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్నారని అర్హులైన వారందరికీ పక్కా గృహాలు మంజూరు చేయించడానికి కృషి చేస్తానన్నారు.అర్హులైన వారందరికీ సామాజిక పెన్షన్లు,రేషన్ కార్డులు



మంజూరు చేయిస్తానన్నారు.రైతులు వ్యవసాయం గిట్టుబాటు కాక ప్రతి ఏటా నష్టపోతున్నారని కమర్షియల్ పంటలు సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించి వారి అభ్యున్నతి కోసం పాటుపడతానన్నారు.గ్రామంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన చోట బోర్లు వేయించి మినీ ట్యాంకులు నిర్మించడం జరుగుతుందన్నారు.గ్రామంలో అవసరమైనచోట మురికి కాలువలు,సీసీ రోడ్లు నిర్మించడం జరుగుతుందన్నారు.అందరికీ అందుబాటులో ఉండి కుల మతాలకు అతీతంగా గ్రామ సర్వతోముఖాభివృద్ధికి కోసం అహర్నిశలు పాటు పడతానని అందరూ ఆశీర్వదించి కత్తెర గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో సర్పంచుగా గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వారితోపాటు ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు వారితోపాటు ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు వారి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆపన్న హస్తానికే మా ఓటు అంటున్న వెల్లంకి గ్రామం

**○అన్నా అంటే నేనున్నా అనే వ్యక్తిత్వం ఆయనది**

**○ఇడెం రాధా శ్రీను సేవలకు లేదు కుడి ఎడమ**

**○ ఉంగరం గుర్తుకు ఓటు వేసి పట్టం కట్టేందుకు సిద్ధమైన వెల్లంకి జనం**

**రామన్నపేట, డిసెంబర్ 11 (జనంసాక్షి):** వెల్లంకిలో ఆయన అంటేనే ఒక ఆపన్న హస్తం అని పేరు, పేదోళ్లకు పెద్దన్న.. ఆయనే ప్రముఖ చేనేత పారిశ్రామిక వేత్త ,అఖిల భారత పద్మశాలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు, మండల పద్మశాలీ సంఘం అధ్యక్షుడు ఇడెం రాధా శ్రీనివాస్... సామాజిక సేవలో ముందు వరసలో ఉంటారు. చిన్నప్పటి నుంచి ఎంతో కష్టపడి పైకి వచ్చిన వ్యకిగా ఆయనకు పేద, మధ్యతరగతి ప్రజల కష్టసుఖాలు అన్ని తెలుసు. ఆయనకు గ్రామం అన్నా.. గ్రామంలోని ప్రజలన్నా.. ఎంతో ప్రీతి తాను సంపాధించిన దాంట్లో ప్రజలకు ఎంతో కొంత సేవ చేయాలని ఎప్పటికప్పుడు ఆలోచించే వ్యక్తి ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికల్లో తన భార్య రాధను బిజెపి బలపరిచిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దించారు. వెల్లంకి అభివృద్ధి ప్రదాత తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి సహకారంతో పాటు ప్రజల ఆశీస్సులు ఆయనకు మెండుగా ఉండటంతో ఆయన గెలుపు లాంఛన ప్రాయంగానే మారిందని అంతా అనుకుంటున్నారు. ఇడెం స్వరూపా సేవా సంస్థ ద్వారా ఇప్పటికే ఆయన పలు సేవా, సహాయ కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలోని ప్రజలకు వాటర్ డ్రింకింగ్ క్యాన్లు, పేదలకు దుప్పట్లు పంపిణీ, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, హై స్కూల్ విద్యార్థులకు టై,బెల్టు ఇతర మెటీరియల్ పంపిణీ ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. గ్రామంలో స్వాగత తోరణాలు(ఆర్చ్)నిర్మించారు. గ్రామంలో ఉన్న అన్ని దేవాలయాలకే కాకుండా జిల్లాలో ఉన్న కొన్ని దేవాలయాలకు దీపం నూనె అందిస్తూ వస్తున్నారు. ఏటా గ్రామ పంచాయతీ సిబ్బందికి దసరా పండగకు బట్టలు పెడతూ వస్తున్నారు. కరోనా సమయంలో పేదలకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. పెళ్లిలు పేరంటాలకు తన వంతు సహాయ సహకారం అందిస్తున్నారు. చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్నారు. ఈయన సేవలను గుర్తించి వల్లూరి ఫౌండేషన్ వారు జాతీయ బంగారు నంది అవార్డును ప్రధానం చేశారు. ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీపార్వతి చేతుల మీదుగా ఈయన ఓ నేతన్న కథ అనే సీడీని కూడా ఆవిష్కరింప చేశారు. చేనేత సమస్యలపైన ఛలో డిల్లీ వంటి అనేక ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉత్తర అమెరికాలో జరిగిన



ప్రపంచ పద్మశాలీ సదస్సుకు గౌరవ అతిథిగా ఈయనకు స్వాగత కూడా లభించింది. ఇలాంటి గొప్ప వ్యక్తిత్వం సేవా గుణం కలిగిన ఇడెం శ్రీనుకే తమ మద్దతు అంటు వెల్లంకి గ్రామ ప్రజలు ముక్త కంఠంతో అంటున్నట్లుగా తెలుస్తోంది. ఏ పదవి లేకుండానే ప్రజల బాగోగులు ఆలోచిస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న ఇడెం శ్రీను ఇక సర్పంచిగా అవకాశం ఇస్తే అన్ని విధాల అండగా ఉంటాడని గ్రామ ప్రజలు చెబుతున్నారు.

మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో

# బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థుల జోరు




**చండూరు డిసెంబర్ 11 (జనంసాక్షి)** చండూరు మండలంలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో 19 గ్రామ పంచాయతీలకు గాను చొప్పరి వారి గూడెం గ్రామపంచాయతీ ఏకగ్రీవం కాగా మిగతా 18 గ్రామపంచాయతీలకు పోలింగ్ జరిగినది. ఇందులో బి.ఆర్.ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల జోరు సాగింది. ఎక్కువ గ్రామాలలో బి.ఆర్.ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు గెలుపొందడం జరిగినది. గ్రామ పంచాయతీల వారిగా గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి.

**గెలుపొందిన నూతన సర్పంచులు**

1.గొల్లగూడెం రావుల రజిత (బిఆర్ఎస్),
2.పడమటి తాళ్ల -గాలెంక రాంబాబు, (బిఆర్ఎస్),
3.సిర్దెపల్లి- దామెర రాములు (బిఆర్ఎస్), 4.జోగిగూడెం -ఆలేటి యాదయ్య (బిఆర్ఎస్),
5.తిమ్మారెడ్డి గూడెం -జాన్ రెడ్డి (కాంగ్రెస్ ), 6.తుమ్మలపల్లి- బోయపల్లి రాజు (బిఆర్ఎస్),
7.చామలపల్లి -ముదిగొండ ఆంజనేయులు(బి.జె.పి),
8.తాస్కానిగూడెం - కొండ రజిత - రవి (బిఆర్ఎస్),
9.గుండ్రపల్లి -ఉజ్జిని ఉషా- అనిల్ రావు (బి ఆర్ ఎస్),
10.ఉడతలపల్లి- కావలి శివాని- సురేష్ (కాంగ్రెస్),
11.బంగారిగడ్డ- బోయపల్లి సునీత - శీను ( కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి ),
12.ఇడికూడ పాల్వాయి రమ్య- శ్రవణ్, (బి ఆర్ ఎస్ ) ,
13.ధోని పాముల -దాసరి అలివేలు - స్వామి(కాంగ్రెస్),
14.కస్తాల -సత్యం (సీ పి ఐ),
15.నేర్మట - నారపాక వసంత- ధనయ, మిగతా మూడు గ్రామపంచాయతీలు కొండాపురం, బోడంగిపర్తి, పుల్లెంల వివరాలు తెలియాల్సి ఉంది.

# న్యాయవాదుల సమావేశం

**హుజూర్ నగర్, డిసెంబర్ 11 (జనంసాక్షి):** ఈనెల 21వ తేదీ ఆదివారం జరగబోయే లోక్ అదాలత్ నిర్వహణ గురించి చర్చించు టకు గాను శుక్రవారం స్థానిక రెండవ అదనపు జిల్లా కోర్టు హాల్ నందు న్యాయవాదు లతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి చనగాని యాదగిరి, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి రాధాకృష్ణ చౌహాన్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ లు పాల్గొని లోక్ అదాలత్ నిర్వహణకు సంబంధించి దిశా నిర్దేశం చేయనున్నట్లు వారు తెలిపారు. న్యాయవాదులందరూ ఈ సమావేశానికి హాజరు కావలసినదిగా వారు ఆ ప్రకటన లో కోరారు.

# గ్రామ అభివృద్ధికి నిత్యం శ్రమించడమే నాలక్ష్యం

## ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

## కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఆకుల శ్రీలత మధుసూదన్



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 11 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మెహర్‌నగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఆకుల శ్రీలత మధుసూదన్ గ్రామాభివృద్ధినే తన ప్రధాన లక్ష్యంగా చేసుకున్నానని తెలిపారు. ప్రజలు ఉంగరం గుర్తుకు ఆశీర్వాదంగా ఓటు వేసి తనపై నమ్మకాన్ని ఉంచితే, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మెహర్‌నగర్ గ్రామ సమస్యలను సమగ్రంగా గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ఆకుల శ్రీలత వివరించారు. అభివృద్ధి, మౌలిక వసతుల బలోపేతం, శు భ్రత, స్వచ్ఛమైన మంచినీటి సదుపాయాలు, విద్య, వైద్య రంగాల పురోగతి వంటి అంశాల్లో గ్రామం ముందంజలో ఉండేలా కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలతో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, మంచి పరిపాలనతో గ్రామ అభివృద్ధికి నిత్యం శ్రమించడమే తన లక్ష్యమని తెలిపారు.

బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గెలుపు కోసం

# మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ప్రచారం

## జక్క రాఘవేందర్ రెడ్డి కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి

**భువనగిరి రూరల్, డిసెంబర్ 11 (జనంసాక్షి) :** భువనగిరి మండలంలో సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి బి. ఆర్. ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం నాగిరెడ్డిపల్లి గ్రామం సర్పంచ్ అభ్యర్థి జక్క రాఘవేందర్ రెడ్డి కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించు కోవాలని నాగిరెడ్డిపల్లి గ్రామ ప్రజలకు తెలియజేస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అమరేందర్ గౌడ్, మాజీ పిఎస్సీఎస్ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, బల్గూరి మదుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహా, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కొలుపుల అమరేందర్ పార్టీ గౌడ్, అబ్బగాని వెంకట్ గౌడ్, బీరు మల్లయ్య, కేశవపట్నం రమేష్, కస్తూరి పండు, మధు, దేవేందర్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏ వి కిరణ్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, ఇట్టబోయిన గోపాల్,






ముజీబ్, తాడెం రాజశేఖర్, పెంట నితీష్, నాగారం సూరజ్, అజయ్, గ్రామ శాఖ అధ్యక్షులు చుక్క పద్మయ్య, కందుకూరు నాగరాజు, బోటపట్ల కృష్ణా రెడ్డి, సాబన్ కార్ వెంకటేష్, షేక్ షేర్ ఖాన్ తదితర నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కనగల్లులో కాంగ్రెస్ పార్టీదే హవా..

- కాంగ్రెస్ పార్టీ బలపర్చిన 24అభ్యర్థులు గెలుపు
- టిఆర్ఎస్ పార్టీ బలపర్చిన 5అభ్యర్థులు గెలుపు..
- తేలకంటి గూడెం, బచ్చన్న గూడెం గ్రామపంచాయతీ ఏకగ్రీవం..



**కనగల్, డిసెంబర్ 11 (జనంసాక్షి)** మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియగా అభ్యర్థుల కౌంటింగ్ ప్రక్రియ ఉత్కంఠ భరితంగా కొనసాగుతూ నువ్వా నేనా అనే రీతిలో కొనసాగింది. అమ్మగూడెం కొండ రవళి (కాంగ్రెస్), లింగాలగూడెం కదిరి సైదులు (కాంగ్రెస్), జంగమయ్య గూడెం నల్లబోతు నిర్మల రాములు (కాంగ్రెస్), చెట్ల చెన్నారం రావుల మల్లేష్ (కాంగ్రెస్), మారుతి నేను గూడెం కుంటి గోర్ల ప్రమీల (కాంగ్రెస్) శాబుదలాపురం తంగిరాల అంతయ్య (కాంగ్రెస్) ఏమి రెడ్డి గూడెం ఏమి రెడ్డి భూపాల్ రెడ్డి (కాంగ్రెస్) రామచంద్రాపురం అందుగుల సువర్ణ (కాంగ్రెస్), తిమ్మన్నగూడెం మద్రి రాజేశ్వరి (కాంగ్రెస్) చర్లగౌరారం చిలక రాజు సునీత (కాంగ్రెస్) బాబాసాహెబ్ గూడెం గోగు గోవర్ధన్ రెడ్డి (కాంగ్రెస్) ఇరుగంటి పల్లి నామిరెడ్డి నరేందర్ రెడ్డి (కాంగ్రెస్), కురంపల్లి ఓర్సు పెంటయ్య (కాంగ్రెస్), తురకపల్లి కటికనేని నళిని (కాంగ్రెస్), ధర్వేశిపురం రాయల శేఖర్ (కాంగ్రెస్), పర్వతగిరి నెలగందరాశి ముత్తయ్య (కాంగ్రెస్), దోరేపల్లి బక్క ఎల్లమ్మ (కాంగ్రెస్), సేరి లింగోటం పోచమల్ల సురేష్ (కాంగ్రెస్), చిన్న మాదారం మలికంటి సుజాత (కాంగ్రెస్), బోయినపల్లి వంపు నాగమణి (కాంగ్రెస్), రేగట్టే భారత కవిత (కాంగ్రెస్) , పగిడిమద్రి నాగవెల్లి నాగమణి (కాంగ్రెస్) పొనుగోడు పులకరం అం డాలు,(టిఆర్ఎస్) బుడ మర్లపల్లి కా రింగు జానయ్య (టిఆర్ఎస్) ఇస్లాం నగర్ బోయినపల్లి అనుష (టిఆర్ఎస్) ఎం గౌరారం ఊరే లింగయ్య (టిఆర్ఎస్), లచ్చు గూడెం కన్నెబోయిన సైదయ్య (టిఆర్ఎస్), తేలకంటి గూడెం, బచ్చన్న గూడెం గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయినాయి . జి ఎడవెల్లి,, కనగల్లు గ్రామపంచాయతీల లోకౌంటింగ్ మందకోడిగా కొనసాగుతుండగా ఫలితాలు రావడానికి ఆలస్యం అవుతున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి.



ప్రస్తుతం వయస్సుతో సంబంధం లేకుండా పలువురు గుండెపోటుకు గురవుతున్నారని ఆపద సమయంలో సీపీఆర్ చేస్తే కొంత మేర వారికి జీవం పోయవచ్చునని శ్రీక్రాంతి జూనియర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గుంటోజు ఆంజనేయులు తెలిపారు. గురువారం కళాశాలలో విద్యార్థులకు సీపీఆర్ చేసే విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలకు గురైనవారికి వెంటనే ప్రథమ చికిత్స అందించాలని, వెంటనే సమీపంలో గల ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించాలని కోరారు. సదస్సులో దుండిగళ్ల అశోక్, యర్రమాద గోవర్ధన్ రెడ్డి, చిన్నానాయక్, శేఖర్, నాగయ్య, లింగారెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి, కొండమల్లేపల్లి.

# దేశ్‌ముఖి గ్రామ అభివృద్ధే ధ్యేయం

- గ్రామానికి ప్రత్యేక వైద్యశాలకు కృషి
- యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల సహకారం
- ఆడపడుచుల వివాహాలకు ఆర్థిక సహాయం
- ఆశీర్వదించండి గ్రామ అభివృద్ధికి అంకితభావంతో సేవ చేస్తా
- సర్పంచ్ అభ్యర్థి జక్కుల దశరథ యాదవ్



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 11 (జనంసాక్షి):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో దేశ్‌ముఖి గ్రామ సర్పంచ్‌గా పోటీ చేస్తున్న జక్కుల దశరథ యాదవ్ గ్రామ అభివృద్ధే తన ప్రధాన ధ్యేయమని, ప్రజాసేవే తన లక్ష్యమని తెలిపారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కట్టుబడి పనిచేస్తానన్నారు. దేశ్‌ముఖి గ్రామ ప్రజలు తనను విజయవంతంగా ఎన్నుకుంటే గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన అభివృద్ధి ప్రణాళికలను వివరిస్తూ, ప్రతి ఇంటికి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, ప్రతి వీధికి వీధిదీపాల ఏర్పాటు చేస్తామని తెలిపారు. వృద్ధులు, వికలాంగులకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా ప్రత్యేక చొరవ చూపిస్తానన్నారు. పేద విద్యార్థులకు ఫీజుల భారం తగ్గించేలా చర్యలు తీసుకుంటానని, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం సహకారం అందిస్తానని చెప్పారు. మహిళలు, పురుషులకు కుటీర పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి గ్రామ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందిస్తామని తెలిపారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతల నిర్మాణం, విస్తృతంగా చెట్ల నాటకం చేపడతామని చెప్పారు. దేశ్ ముఖి బడి, దేవాలయాలు, లైబ్రరీల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని, గ్రామానికి ప్రత్యేక వైద్యశాల ప్రతిపాదనతో పాటు శ్రీకృష్ణ దేవాలయ నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. అలాగే గ్రామ ఆడపడుచుల వివాహాలకు ఆర్థిక సహాయం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని జక్కుల దశరథ యాదవ్ వెల్లడించారు. మీలో ఒకడిగా గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసే అవకాశం కల్పించాలని కోరుతూ, తనను ఆశీర్వదించి ఓటు వేయాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు.

# తిరుమలకు పాదయాత్రగా బయలుదేరిన గోవింద స్వాములు




సూర్యాపేట (జనంసాక్షి): జిల్లా కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో గోవింద మాల దీక్షను స్వీకరించిన గోవింద స్వాములు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనార్థమై తిరుమలకు గురువారం పాదయాత్రగా వేంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి పాదయాత్రగా బయలుదేరి పట్టణ పురవీధులలో గోవింద నామస్మరణ చేస్తూ పాదయాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లాను చక్రవర్తుల వేణుగోపాలచార్యులు పాదయాత్రను ప్రారంభిస్తూ వీరి పాదయాత్ర విజయవంతం కావాలని, స్వామి వారి దివ్య అనుగ్రహం భక్తులందరికీ అందాలని, స్వామివారిని ప్రార్థిస్తూ ప్రతి సంవత్సరం సూర్యాపేట నుండి పాదయాత్రగా భక్తులు వెళ్లడం అభినందనీయమని అన్నారు. గోవింద మాల భక్తబృందం నిర్వాహకులు వారిని గోవింద నామ స్మరణలు స్వామి వారి కీర్తనలు పాడుతూ సాగనంపారు. తిరుమ లకు పాదయాత్రగా బయలుదేరిన వారిలో మట్టా రమేష్ స్వామి, ఆవులయాదగిరి ,బాత్కఈశ్వర్ స్వాములుతదితరులు బయలుదేరగా ఈ యాత్రలో పాల్గొన్న గోవింద స్వాములు అందరికీ శివరాత్రి శ్రీను గోవిందస్వామి భిక్ష ఏర్పాటు చేశారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

## మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి



**కొండమల్లేపల్లి, డిసెంబర్ 11 (జనంసాక్షి):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ పార్టీలు బలపర్చిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులను మంచి మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఓటర్ మహాశయులను కోరారు. గురువారం వారు తొమ్మిదో వార్డు సభ్యుడు సిలువేరు శ్రీధర్ తరుపున కాంగ్రెస్, సిపిఐ ముఖ్య నాయకులతో కలిసి విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం రెండేళ్లలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నదని ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదిస్తే భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందని అన్నారు. రాజకీయ, సామాజిక సమీకరణాల్లో భాగంగా అవకాశం దక్కని ఆశావాహులు ఎవరు కూడా నిరాశపడవద్దని రాబోయే రోజుల్లో వారికి మంచి అవకాశాలు లభిస్తాయని భరోసా ఇచ్చారు. పార్టీ గెలుపు కోసం కష్టపడిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందని సముచిత స్థానం కల్పిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, సర్పంచ్ అభ్యర్థి పసునూరి యుగేందర్ రెడ్డి, వార్డు సభ్యుడుగా పోటీచేస్తున్న సిలువేరు శ్రీధర్, సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు కల్లు చరణ్ రెడ్డి, మాజీ ఉపసర్పంచులు గంధం సురేష్, యేకుల సురేష్, చుండూరు వెంకటేశ్వర్లు, ఎండి ఖాదర్, ఎండి ముజీబ్, సోమ్లా నాయక్, బచ్చునబోయిన అనిల్, కాంగ్రెస్, సిపిఐ నాయకులు, వృద్దులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేసిన ఘనత బి ఆర్ఎస్ పార్టీ

## నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్





**హాలియా డిసెంబర్ 10 జనంసాక్షి:** గ్రామాల అభివృద్ధికి అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత టిఆర్ఎస్ పార్టీ. నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు గురువారం నాడు పెద్దవూర మండలం బట్టుగూడెం గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి వెలుగు అనిత అంజయ్య వారికి మద్దతుగా ప్రచార నిర్వహించ. ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలు విఫలమైందని ప్రజలకు ఇచ్చిన 420 వాగ్దానాలు ఈ ఒక్కటి అమలు చేయలేదని పేర్కొన్నారు. 4000 రూపాయలు పెన్షన్ ప్రతి మహిళకు 2500 కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయల తులం బంగారం ఎందుకు అమలు చేయలేదని కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు చిన్న వెంకటరెడ్డి. బొంగరాల వెంకటేశ్వర్లు. కూన్ రెడ్డి రామిరెడ్డి మన్యం రాము. రాములు రామకృష్ణ. లక్ష్మయ్య. కోరి జనార్ధన్ కత్తి ప్రభాకర్ రెడ్డి. గోవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం స్థానిక ఎన్నికలలో మిశ్రమ ఫలితాలు

**భద్రాచలం డిసెంబర్ 11 (జనంసాక్షి)**

భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని దుమ్ముగూడెం మండలంలో గురువారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో మిశ్రమ ఫలితాలు వెలుపడ్డాయి, కాగా అతిపెద్ద పార్టీగా 12 సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారు. మొత్తం గ్రామపంచాయతీలో 37కు గాను 5 స్థానాలు ఏకగ్రీవం కాగా మిగిలిన 32 స్థానాలలో రెండు సర్పంచ్ అభ్యర్థుల ఫలితాలు రావాల్సి ఉండగా 30 స్థానాలకు సర్పంచ్ అభ్యర్థుల ఫలితాలను అధికారులు వివేక్ రామ్, మామిడి అశోక్ వెల్లడించారు. పోలింగ్ జరిగిన 30 స్థానాలకు గాను 11 కాంగ్రెస్ సాధించగా, సిపిఎం 4, సిపిఐ 4, బిఆర్ఎస్ 5, ఇండిపెండెంట్ లు 6 స్థానాల్లో గెలుపొందారు. ఏకగ్రీవాలలో కాంగ్రెస్ 1 సిపిఎం 1 ఇండిపెండెంట్ 3 స్థానాలలో ఏకగ్రీవం అయింది. తీవ్రవాద ప్రభావిత ప్రాంతమైన దుమ్ముగూడెం మండలంలో అత్యధికంగా 84.37% పోలింగ్ నమోదయింది.

# పసునూరి యుగేందర్ రెడ్డి ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

- విజయయాత్రను తపిస్తున్న ప్రచార హోరు
- ఆల్ టైమ్ రికార్డ్ స్థాయిలో భారీ మెజారిటీతో గెలిపించాలి
- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పసునూరి యుగేందర్ రెడ్డి





**కొండమల్లేపల్లి, అక్టోబర్ 11 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కొండమల్లేపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి పసునూరి యుగేందర్ రెడ్డిని సర్పంచుగా గెలిపించుకునేందుకు ఆయన ప్రచారానికి గ్రామంలోని ప్రజలు, ఓటర్లు, వృద్ధులు, మహిళలు, వ్యాపారవేత్తలు, యువకులు, ఉన్నత విద్యావంతులు బ్రహ్మరథం పడుతున్నారు. పసునూరి యుగేందర్ రెడ్డి ప్రచారం నిర్వహించే దృశ్యాలు విజయయాత్రను తపిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పసునూరి యుగేందర్ రెడ్డి గెలవడం ఖాయం అని ప్రజలంతా చర్చించుకుంటున్నారు. పసునూరి యుగేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులు ప్రచారం చేయడం విశేషం. గురువారం గ్రామంలోని పలు వార్డులలో ఇంటింటా సర్పంచుగా గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి పసునూరి యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ మనందరి ప్రియతమ నేత దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో గ్రామంలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరిస్తానన్నారు. టీవీ రిమోట్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను వేడుకున్నారు. కొండమల్లేపల్లి గ్రామ ప్రజలు అభివృద్ధి చేసేందుకు అధికార పార్టీకి అవకాశం ఇస్తే అభివృద్ధికి అడుగులు పడతాయని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో టీవీ రిమోట్ గుర్తుపై ఓటెయ్యండి ఐదేళ్లు గ్రామ అభివృద్ధి సేవకుడిగా పని చేస్తానన్నారు. ప్రజల ఆశలు వమ్ము చేయకుండా ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సమిష్టి కృషితో మనస్సాక్షిగా గ్రామ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తానన్నారు. నాతోపాటు వార్డు సభ్యులను కూడా భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను వేడుకున్నారు. ప్రచారంలో ఆయన గడపగడపకు తిరుగుతూ ప్రజలందరి ఆశీర్వాదాలు పొందుతున్నారు. ఆయన ప్రచారంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, వృద్ధులు, మహిళలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బతండా సమగ్రాభివృద్ధికి కృషి

**సూర్యాపేట(జనంసాక్షి):** దుబ్బ తండా గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని ఆ గ్రామ నూతన సర్పంచ్ జాటోత్ సత్యవతి రవీందర్ నాయక్ అన్నారు.గురువారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో 44 ఓట్ల మెజార్టీతో ఆమె గెలుపొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా గెలుపొందడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో మౌలిక వసతులను కల్పించడంతోపాటు నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాటోతు శ్రీనివాస్, క్రాంతి కుమార్, శంకర్, నగేష్, శ్రీను, రవీందర్, చింటు,కృష్ణ, బిక్కు సంజీవ, నాగు, రవి,ప్రవీణ్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## ఆశీర్వదించండి మన గ్రామాన్ని అభివృద్ధి చేస్తాను

- ప్రతి వార్డులో సీసీ కెమెరాలు ఎలక్ట్రిక్ ఆటో వైకుంఠ వాహనం ఏర్పాటు చేస్తా
- గ్రామంలో నిరంతర సోలార్ లైట్లు ఏర్పాటు చేస్తా
- స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కోట్ల జగదీష్ పటేల్





**కొండమల్లేపల్లి, డిసెంబర్ 11 (జనంసాక్షి):** ప్రజాసేవ చేయాలనే సంకల్పం అభివృద్ధి చేయాలనే ఆకాంక్ష తప్ప తమకు ఎలాంటి స్వార్థపూరిత లక్ష్యాలు లేవని ఆశీర్వదించి అవకాశమిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభవృద్ధి చేసి చూపిస్తానని కొండమల్లేపల్లి స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కోట్ల జగదీష్ పటేల్ అన్నారు. లేడీ పర్సు గుర్తుపై పోటీ చేస్తున్న కోట్ల జగదీష్ పటేల్ తన ప్రచారంలో ముందున్నారు. తన ప్రచారంలో లేడీపర్సు గుర్తుకు సంబంధించిన కరపత్రాలను పంచుతూ చేతులు జోడించి ప్రచారం చేసే రొటీన్ పద్ధతిలో కాకుండా ప్రతి ఓటరును కలుస్తున్నారు. గ్రామానికి ఏం చేస్తామనే విషయాన్ని స్పష్టం చేస్తున్నారు. గ్రామ ప్రజలకు అత్యవసర వైద్యసేవలు అవసరమైన సందర్భంలో ఉపయోగపడే విధంగా గ్రామంలో తన సొంత ఖర్చులతో అన్ని సౌకర్యాలున్న అంబులెన్సును అందుబాటులోకి తెస్తానని కోట్ల జగదీష్ పటేల్ ప్రజలకు హామీ ఇచ్చారు. డ్రైనేజీ వ్యవస్థను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని పారిశుద్ధ్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇస్తూ ప్రజల మద్ధతును కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు. గ్రామంలో విద్యార్థులతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువత కోసం గ్రామంలో అన్ని రకాల స్టడీ మెటీరియల్ తో ఓ గ్రంథాలయాన్ని గ్రామంలో ఏర్పాటు చేస్తానని అన్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను వేధించే అసౌకర్యాలను దూరం చేసి, పాఠశాలను అభివృద్ధి చేస్తానన్నారు. ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాల వైపే విద్యార్థులు మొగ్గుచూపేలా పాఠశాలను అభివృద్ధి చేస్తానన్నారు. గ్రామంలో సోలార్ లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు, కోతులు కుక్కలు బెడద నివారణకు పూర్తిగా సహకరిస్తానన్నారు. ఎలక్ట్రిక్ ఆటో అండ్ వైకుంఠ వాహనం ఏర్పాటు చేస్తానని అన్నారు. నల్లకుంటను పూర్తిగా ఆధునీకరించేందుకు ఏర్పాటు చేస్తానన్నారు. బడుగు బలహీన వర్గాల ఆడపిల్లల పెళ్ళికి 3116 ఇస్తానన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పూర్తిగా తీరుస్తానని ప్రతి వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని తెలిపారు. నిరంతరం మీ సమస్యలు తెలుపుటకు ప్రత్యేక వాట్సాప్ నంబర్ గ్రామపంచాయతీకి అనుసంధానం చేస్తానన్నారు. ప్రజలకు మంచినీటి సరఫరా ఇబ్బందులు రాకుండా పూర్తిగా అందుబాటులో ఉంటానని తెలిపారు. తాను సంపాదించుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదని గ్రామాభివృద్ధి కోసం నిజాయితీగా ప్రజాసేవ చేసి గ్రామాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో వచ్చానన్నారు. ఆదరించి ఆశీర్వదిస్తే జీవిత కాలం గుర్తుంచుకునేలా ప్రజాసేవ చేస్తానని ధీర్ఘకాలిక ప్రయోజనం కలిగించే అభివృద్ధి పనులు చేస్తానని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కోట్ల జగదీష్ పటేల్ ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలందరూ విజ్ఞతతో ఆలోచించి మీ అమూల్యమైన ఓటును లేడీ పర్సు గుర్తుపై వేయాలని ఓటర్లను వేడుకున్నారు.

## గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

**ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వాదించండి**

**కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గోరుగంటి సువర్ణ రవీందర్**



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 11 (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా దంతూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గోరుగంటి సువర్ణ రవీందర్ గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడిన సువర్ణ రవీందర్ గ్రామాభివృద్ధి ప్రధాన లక్ష్యమని, ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదిస్తే అన్ని రంగాల్లో గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామ సమస్యలను సమగ్రంగా గుర్తించుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## ఆశతో కాదు ఆశయంతో పని చేస్తాం

- అన్ని వార్డుల్లో మౌలిక - వసతుల కల్పనకు కృషి చేస్తా
- ప్రజల సహకారంతో ఉత్తమ గ్రామ పంచాయితీగా రూపకల్పనకు కృషి
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు- పెన్షన్లు మంజూరు చేయిస్తా
- గ్రామాభివృద్దే మా లక్ష్యం : సర్పంచి అభ్యర్థిని కర్నాటి శిరిష వీరనాగిరెడ్డి



**హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 11 (జనంసాక్షి):** ప్రజల ఆదరించి సర్పంచిగా అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని, మండలంలోని అమరవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని కర్నాటి శిరిష వీరనాగిరెడ్డి అన్నారు. గురువారం గ్రామంలోని పది వార్డుల్లోని మెంబర్లు, ప్రజలు కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటు లో ఉంటూ, అర్హులైన ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని ప్రభుత్వ సహకారం తో గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయితీగా తీర్చిదిద్దుతా మని, గ్రామంలో శాంతియుత వాతావరణం కల్పిస్తామని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామని, నాకు, వార్డు సభ్యులకు, ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమం లో ఉస్తెల గురవారెడ్డి, ఉస్తెల సైదిరెడ్డి, కాకునూరి నర్సిరెడ్డి, ప్రకాష్, కర్నాటి సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపిటిసి సింగతల వెంకటరెడ్డి, కొత్తపల్లి శ్రీనివాసు, జిట్టబోయిన వెంకటేష్, గుండ్లపల్లి సైదిరెడ్డి, గుండ్లపల్లి పద్మ గ్రామ ప్రజలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే గ్రామాభివృద్ధి సాధ్యం

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు దేవా నాయక్, యూత్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వెంకటేష్ నాయక్



**టేకులపల్లి,డిసెంబర్ 11(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీతో నే సంపూర్ణ గ్రామ అభివృద్ధికి సాధ్యపడుతుందని టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య దేవా నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ భూక్య వెంకటేష్ నాయక్ అన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో ఇల్లందు నియోజకవర్గంలోని టేకులపల్లి మండలంలోని 36 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు విజయకేత నాన్ని ఎగుర వేస్తారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు పరుస్తుందని, ప్రజలందరూ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్ అభ్యర్థులు పాల్గొన్నారు.



## అయ్యప్ప మాలధారణ భక్తులకు అన్నదానం

సూర్యాపేట(జనంసాక్షి):
అయ్యప్ప మాలధారణ భక్తులకు అన్నప్రసాదంను అందించడం మహాభాగ్యం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో డాక్టర్ ఊర రామ్మూర్తి, గాయత్రి పెళ్లిరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప మాలధారణ భక్తులు కఠిన నియమాలతో దీక్ష చేస్తారని అన్నారు.భక్తిశ్రద్ధలతో 41 రోజుల పాటు దీక్షను కొనసాగిస్తారని తెలిపారు.తమ పెళ్లి రోజు సందర్భంగా స్వాములకు అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నిమ్మల వెంకన్న, షఫీ ఉల్లా, జ్యోతి కరుణాకర్, బైరబోయిన శ్రీనివాస్, బెలిదే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మారెమ్మ తల్లి నాలుగవ వార్షికోత్సవం

### అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులుడాక్టర్ మట్టా దయానంద్



**కల్లూరు డిసెంబర్ 11 (జనంసాక్షి)** కల్లూరుమున్సిపాలిటీ పరిధి ఎన్ఎస్పీ తిరువూరు క్రాస్ రోడ్డు సమీపాన గల శ్రీ మారెమ్మ తల్లి దేవాలయంలో నాల్గవ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గురువారం ప్రారంభించారు.. ఈ సందర్భంగా మారెమ్మ తల్లి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ మారెమ్మ తల్లి నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గత వారం రోజులుగా అర్చకులు యలమంచి సత్యనారాయణ శాస్త్రి (హైటెక్ పూజారి) మరిగంటి కృష్ణ మాచార్యుల ఆధ్వర్యంలో మారెమ్మ అమ్మ వారిని వివిధ రూపాలలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
గురువారం నాల్గవ వార్షికోత్సవం జాతర వేడుకలు ముగింపు సందర్భంగా అర్చకుల ఆధ్వర్యంలో గణపతి పూజ , పంచామృతాభిషేకం ప్రత్యేక పూజలతో పాటు శ్రీ లలిత సహస్రనామ అష్టోత్తర పారాయణం లలితా దేవి హెూమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.
వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన. భక్తులు వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాద ములు స్వీకరించారు.అనంతరం భక్తుల కోసం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి ప్రభాకర్ చౌదరి , కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, ఆలకుంట నరసింహారావు, బొల్లం రామారావు, భూక్య కృష్ణ, బయర్ల కాంతారావు, కళ్యాణపు సైదులు, ఎనుముల రాము, బొల్లం శంకర్ గౌడ్, నోటి కృష్ణారెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులతో పాటు ఆలయ నిర్వాహకులు మేచర్ల నాగమల్లేశ్వరరావు మాణిక్యమ్మ దంపతులు , ఎక్సైజ్ సీఐ మాచర్ల రాధా, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో ముందుంటా

### ఎస్ లింగోటం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భీమిడి ప్రదీప్ జి

**చౌటుప్పల్ డిసెంబర్ 11 (జనంసాక్షి)** నిరంతరం ప్రజాసేవ కోసమై ఎల్లవేళలా ప్రజల కోసం నేనుంటానని గ్రామస్తుల సహకారంతో ఊరిని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని, ప్రజలు అలోచించి తమ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుకు వేసి ఎస్ లింగోటం సర్పంచ్ గా భారీ మెజారిటీతో తమను గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి భీమిడి ప్రదీప్ జి అన్నారు.వారు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలు పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. సర్పంచ్‌గా ఆదరిస్తే గ్రామ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అంతే కాకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించే బాధ్యత తీసుకుంటానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందేలా చూస్తానన్నారు.



### దారా గాంధీ ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న

# ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దంపతులు

**కల్లూరు డిసెంబర్ 11 (జనంసాక్షి)** కల్లూరు పట్టణానికి చెందిన శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దారా రంగా ధారా రమేష దారా శ్రీనివాసరావు సోదరుల తండ్రి కీర్తిశేషులు దారా గాంధీ ప్రథమ వర్ధంతి కార్యక్రమం గురువారం కల్లూరు లో జరిగింది. దారా గాంధీ వర్ధంతి కార్యక్రమానికి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, దంపతులు స్థానిక పార్టీ నాయకులతో కలిసి హాజరైనారు. ఈ సందర్భంగా ధార గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. అనంతరం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం పలువురు నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ దారా రంగ నీలిమ దంపతులు,పసుమర్తి చందర్రావు, చారు గుండ్ల అచ్యుతరావు, రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధారామారావు, ఆలకుంట నరసింహారావు, బొల్లం రామారావు, నోటి కృష్ణారెడ్డి, కత్తి కృష్ణారెడ్డి, ఎనుముల రాము యాదవ్, బొల్లం శంకర్ బైర్ల కాంతారావు, తండు రాములు, పలువురు ఆర్యవైశ్య



ప్రముఖులు, కుటుంబ సభ్యులు ధారా రమేష్ దంపతులు దాన శ్రీనివాస్ దంపతులు, ధారా రాజీవ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి మండలంలో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు

తుంగతుర్తి డిసెంబర్ 11 (జనం సాక్షి)
తుంగతుర్తి మండల కేంద్రంలో గురువారం సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి మొత్తం 24 గ్రామపంచాయతీలకు నిర్వహించిన ఎన్నికల్లో 17 గ్రామాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకోగా మూడు గ్రామాలు టిఆర్ఎస్ పార్టీ, మూడు గ్రామాల్లో స్వతంత్ర అభ్యర్థులు, బిజెపి ఒక స్థానాన్ని గెలుచుకున్నారు. గ్రామపంచాయతీలో 1) అన్నారం కుంచాల శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ 2) బాపనపాయ తండా బికోజి కాంగ్రెస్ పార్టీ 3) బండ రామారం కోరి కొప్పుల నరేష్ గౌడ్ స్వతంత్ర అభ్యర్థి 4) దేవుని గుట్ట తండా గుగులోతు స్వాతి కాంగ్రెస్ 5) గానుగుబండ మాతంగి వెంకటమ్మ టిఆర్ఎస్ 6) గొట్టిపర్తి చిలుకల మంజుల వెంకన్న కాంగ్రెస్ 7 గుడి తండా గుగులోతు ఝాన్సీ కాంగ్రెస్ 8) కరివిరాల మోర సంధ్య కాంగ్రెస్9) కాశి తండా జాటోతు పూలమ్మ కాంగ్రెస్ 10) కేశవపురం మిరియాల శీను స్వతంత్ర అభ్యర్థి 11) కొత్తగూడెం.. రమేష్ టిఆర్ఎస్ 12) మానాపురం నాగమ్మ శీను నాయక్ కాంగ్రెస్ 13) మంచ్య తండా రామదాసు కాంగ్రెస్14) రామన్నగూడెం తండా రాజశేఖర్ స్వతంత్ర అభ్యర్థి 15) రావులపల్లి చింతకుంట్ల మనోజ్ టిఆర్ఎస్ 16) రావులపల్లి ఎక్స్ రోడ్ తండా రాము నాయక్ కాంగ్రెస్ 17) సంగం కలకోట్ల మల్లేష్ కాంగ్రెస్ 18) సింగారం తండా గూగుల్ సుధాకర్ కాంగ్రెస్ 19) సూర్య తండా లాకావత్ రాజు భాయ్ కాంగ్రెస్ 20) తుంగతుర్తి మల్లెపాక సాయి బాబా బిజెపి 21) తూర్పు గూడెం దాసరి శ్రీను కాంగ్రెస్ ఏకగ్రీవం 22) వెలుగుపల్లి సోలిపురం అశ్విని రెడ్డి కాంగ్రెస్ 23) వెంపటి తప్పట్లే ఎల్లయ్య టిఆర్ఎస్ 24) ఏనకుంట తండా బానోతు రమేష్ కాంగ్రెస్.సర్పంచ్ అభ్యర్థులుగా గెలుపొందారు